
## విద్యుత్ ప్రమాదంలో మృతి.. కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కు అందజేత

- బాధిత కుటుంబానికి సహకార సంఘం అండ.
- సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ అక్టోబర్ 29/అక్షరం న్యూస్:-

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో మృతి చెందిన కొప్పూరు గ్రామానికి చెందిన వల్లెపు సారమ్మ కుటుంబానికి ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సంఘం అండగా నిలిచింది.సంఘ సభ్యులు వల్లెపు సారమ్మ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా 2026-మే-2న సారమ్మ మృతి చెందడంతోఇఫ్కో టోక్యో కంపెనీ జనతా ప్రమాద బీమా పథకం కింద మంజూరైన రూ.2 లక్షల బీమా పరిహారాన్ని గురువారం సారమ్మకుటుంబ సభ్యులు వల్లెపు రాజు, వల్లెపు మహేందర్‌లకు సహకార సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి బీమా చెక్కును అందించారు.ఈ సందర్భంగా అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. ముల్కనూరు సహకార సంఘం రైతులకు వ్యవసాయ రుణాలు అందించడంతోపాటు ఎరువులు, విత్తనాల సరఫరా, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు మార్కెటింగ్ సేవలను అందిస్తోందని తెలిపారు. సంఘ సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ వారు ప్రమాదవశాత్తు మృతి చెందినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు జనతా ప్రమాద బీమా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.సహకార సంఘం కేవలం వ్యవసాయ సేవలకే పరిమితం కాకుండా సభ్యుల కుటుంబాల ఆర్థిక భద్రతకు కూడా ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ప్రమాద బీమా ద్వారా అందే పరిహారం బాధిత కుటుంబాలకు కష్టకాలంలో కొంతమేర ఆర్థిక ఊరటనిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ మండ శ్రీనివాస్, సిబ్బంది, బీమా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## సింగరేణి కార్మికుడి ఆత్మహత్యాయత్నం

- జీడీకే-11 ఇంక్లైన్ మేనేజర్ కార్యాలయం ఎదుట ఘటన.. 6 శాతం గాయాలు

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని జీడీకే-11 ఇంక్లైన్‌లో పనిచేస్తున్న ఓ కార్మికుడు పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకునేందుకు ప్రయత్నించిన ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. సంస్థలో జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బుచ్చిబాబు (సుమారు 39) సాయంత్రం 5.20 గంటల సమయంలో మేనేజర్ కార్యాలయం ఎదుట ఈ ప్రయత్నం చేసినట్లు సింగరేణి యాజమాన్యం వెల్లడించింది.వెంటనే స్పందించిన అక్కడి సిబ్బంది ఆయన ప్రయత్నాన్ని అడ్డుకుని మంటలను ఆర్పివేశారు. అనంతరం చికిత్స నిమిత్తం ఆర్జీ-1 ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో బుచ్చిబాబుకు సుమారు ఆరు శాతం గాయాలయ్యాయని, ప్రస్తుతం ఆయనకు ఎలాంటి ప్రాణాపాయం లేదని యాజమాన్యం తెలిపింది.బుచ్చిబాబు 2019 నుంచి సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్నారని, ఆయన వ్యక్తిగత పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని గత రెండేళ్లుగా సర్ఫేస్ విభాగంలో పనిచేసేందుకు యాజమాన్యం అవకాశం కల్పించిందని పేర్కొంది. గుర్తింపు పొందిన కార్మిక సంఘం అభ్యర్థన మేరకు శుక్రవారం నుంచి కూడా సర్ఫేస్‌లో విధులు నిర్వహించేందుకు వెసులుబాటు కల్పించినట్లు వెల్లడించింది.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, విచారణలో వెల్లడయ్యే అంశాల ఆధారంగా బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని సింగరేణి ఆర్జీ-1 ఏరియా యాజమాన్యం స్పష్టం చేసింది.

## వంగర పాఠశాలలోబాలల హక్కులు.. పర్యావరణ పరిరక్షణపై అవగాహన

- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.
- తిరుపతి వంగ రఘు..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ అక్టోబర్ 29/ అక్షరం న్యూస్:-

బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోపాటు పర్యావరణాన్ని కాపాడుకోవడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం మండలంలోని వంగర ఉన్నత పాఠశాలలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్--నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్తమ పత్తి యాజమాన్య పథకం ఫీల్డ్ ఆఫీసర్ తిరుపతి వంగ రఘు మాట్లాడుతూ.. ప్రతి చిన్నారికి విద్యను అభ్యసించే హక్కు ఉందని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బాలల హక్కులు, నిర్బంధ విద్యాహక్కు సమానత్వం పనిభద్రత స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కుల గురించి వివరించారు. బాలలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098ను సంప్రదించాలని తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. పురుగుమందుల వినియోగంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఖాళీ పురుగుమందుల డబ్బాలను సురక్షితంగా నిర్వహించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటిని పొదుపుగా వినియోగించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

విద్యార్థులు తాము తెలుసుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు చుట్టుపక్కల వారికి తెలియజేసి బాలల హక్కుల పరిరక్షణతోపాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ముల్కనూర్ సహకార సంఘం సేవలు భేష్!

- సహకార రంగంలో అభివృద్ధి ప్రస్థానాన్ని పరిశీలించిన భారతీయ స్టేట్ బ్యాంకు గ్రామీణాభివృద్ధి సంస్థ ఉన్నతాధికారులు..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ అక్టోబర్ 29/ అక్షరం న్యూస్:-

రైతుల సంక్షేమం గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ముల్కనూర్ సహకార సంఘం అందిస్తున్న సేవలను భారతీయ స్టేట్ బ్యాంకుకు చెందిన గ్రామీణాభివృద్ధి సంస్థ ఉన్నతాధికారులు ప్రశంసించారు. గురువారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సంఘాన్ని వారు సందర్శించి. సంఘం అభివృద్ధి ప్రస్థానాన్ని అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా సంఘం ఆవిర్భావం అభివృద్ధి క్రమం రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం భవిష్యత్తు ప్రణాళికల గురించి సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అధికారులకు వివరించారు.

### రైతులకు అందిస్తున్న సేవలపై ఆరా

ముల్కనూర్ సహకార సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న వ్యవసాయ రుణాలు విత్తనాలు, ఎరువులు వంటి వ్యవసాయ అవసరాల సరఫరా, పంటల సేకరణ, పంటల శుద్ధి, నిల్వ, విక్రయాలకు సంబంధించిన కార్యకలాపాలను అధికారులు పరిశీలించారు. రైతుల ఆర్థికాభివృద్ధికి సంఘం అందిస్తున్న సహకారం వ్యవసాయ రంగంలో అనుసరిస్తున్న విధానాల గురించి వివరాలు తెలుసుకున్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు సంఘం అనుసరిస్తున్న పద్ధతులు, సహకార రంగంలో సాధించిన ప్రగతి, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు చేపడుతున్న కార్యక్రమాలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న భారతీయ స్టేట్ బ్యాంకు గ్రామీణాభివృద్ధి సంస్థకు చెందిన ఉప ప్రధాన నిర్వహణాధికారి (పరిశోధన పరిపాలన విభాగం) అశోక్ కుమార్ ఝా, ముఖ్య నిర్వహణాధికారి (శిక్షణ విభాగం) ధీరజ్ కుమార్, ముఖ్య నిర్వహణాధికారి (పరిశోధన విభాగం) జి. శ్రీకాంత్‌రెడ్డి ఈ బృందంలో పాల్గొన్నారు.గ్రామీణాభివృద్ధి వ్యవసాయం ఆర్థికాభివృద్ధి రంగాల్లో శిక్షణ పరిశోధన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆ సంస్థ ప్రతినిధులతో సహకార రంగంలో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలు పరస్పర విజ్ఞాన మార్పిడి భవిష్యత్తులో కలిసి పనిచేసే అవకాశాలపై చర్చించారు.

రైతుల సమష్టి కృషి సహకార స్ఫూర్తితో ముల్కనూర్ సహకార సంఘం సాధించిన అభివృద్ధి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి నిదర్శనంగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సహకార రంగంలో అమలవుతున్న విధానాలను తెలుసుకోవడం విజయవంతమైన పద్ధతులను అధ్యయనం చేయడం ఈ సందర్శన ప్రధాన ఉద్దేశమని వివరించారు.రైతులకు ఆర్థికంగా అండగా నిలుస్తూ. వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడటంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

# నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున వరి పంట వేసి నష్టపోవద్దు

- దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు



పెద్దపల్లి ఓదెల అక్టోబర్ 29 . అక్షరం న్యూస్

ఓదెల మండలంలోని గుండ్లపల్లి కనగర్తి మడక ఓదెల కొమిర భీమరపల్లి జీలకుంట గ్రామాలలో సొసైటీ మరియు ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

రైతులకు వరి ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా ఓదెల మండలంలో ఐకేపి సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు నిబంధనలను పాటించాలని సూచించారు. అంతేకాకుండా సూపర్ ఎలి నీనో కారణంగా భూగర్భ జలాలు రోజురోజుకు అటు గంట ఉన్నాయని ఈ నేపథ్యంలో రైతులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు యాసంగిలో వరిసాకు బదులు తక్కువ నీటితో సమృద్ధిగా పండే మొక్కజొన్న వేరుశనగ వంటి ప్రత్యన్నయ్య పంటలు సాగులు చేసుకోవాలని పిలుపునిచ్చారు అంతేకాదు రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రైవేటు వ్యాపారులు ఎక్కువ ధర పెట్టినట్టయితే అమ్ముకోవచ్చని తెలిపారు ప్రభుత్వం బోనస్తో కలిపి 2961మద్దతుర లభిస్తుందని ఈ ధర కంటే 3200 3300 కనుక ప్రైవేట్ వ్యాపారులు పెట్టినట్టయితే రైతులంతా అమ్ముకోవచ్చని అన్నారు నీరు సమృద్ధిగా ఉన్నదని వరి పంట వేసుకుంటే రైతులకు తీవ్రమైన నష్టం ఏర్పడుతుందని రైతులంతా సహకరించాలని అన్నారు అంతే కాకుండా . కరెంటు కొరత ఉంటదని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని తప్పకుండా నాణ్యమైన కరెంటు తొమ్మిది గంటలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులంతా నమ్మకంతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సింగిల్ విండో సీఈవో అంజిరెడ్డి ఏపిఎం సంపత్ మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి సర్పంచులు పుప్పాల పుష్ప శంకర్ చొప్పరి సంధ్య కుమార్ ముదిరాజ్ ఆవాల ప్రసాద్ ఉప సర్పంచ్ చెల్లా చక్రవర్తి కనకిరెడ్డి సతీష్ అంబాల సారమ్మ కొమురయ్య ఉప సర్పంచ్ రెడ్డి రజనీకాంత్ గౌడ్ గోలి లింగారెడ్డి ఉప సర్పంచ్ మూల సంపత్ రెడ్డి రంగు మల్లేష్ రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి మరియు నాయకులు ఆకుల మహేందర్ గోపు నారాయణరెడ్డి చొప్పరి రాజయ్య ముదిరాజ్ కట్కూరు సమ్మిరెడ్డి రాగి రవీందర్ రెడ్డి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఐకేపీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ మహిళలకు 300 ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

- ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రోత్సహించాలనే లక్ష్యంతో రామగుండం నియోజకవర్గంలోని శారదా నగర్‌లో గురువారం ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో 300 ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొని లబ్ధిదారులకు కుట్టు మిషన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగి, తమ కాళ్లపై తాము నిలబడాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కుట్టు మిషన్ల ద్వారా మహిళలు ఇంటి వద్దనే కుట్టుపని చేసుకుంటూ ఉపాధి పొందవచ్చని, తద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచుకొని ఆర్థికంగా బలోపేతం కావచ్చని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, అభ్యున్నతి, స్వయం ఉపాధికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ ముస్తఫా, మైనారిటీ అధికారి రవికుమార్, సీనియర్ నాయకుడు కాల్వ లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, సభాధ్యక్షుడు ఆసిఫ్ పాషా పాల్గొన్నారు.కార్పొరేటర్లు సాగి సంతోష్ రావు, గట్ల రమేష్, తాళ్లపెల్లి యుగేందర్, ధూళికట్ట సతీష్, దాసరి సాంబమూర్తి, వడ్లూరి రవి, ఫజల్, బాబూమియా, మాటూరి సత్యప్రసాద్, దొంత శ్రీనివాస్, బొడిగే స్వప్న భరత్, రేణికుంట్ల నిర్మలా దేవి తిరుపతి, కల్వల పద్మావతి రంజిత్, అయేషా ఖానం వాజీద్, కొమ్ము స్వప్న వేణు, కారెంగుల రమ్య, కంకణాల మౌనిక రాజు, కౌటం సతీష్, దారంగుల కుమార్, చక్రపాణి, పర్లపల్లి పుష్పలత బాబు, మేరుగు భూలక్ష్మి అభిషేక్, మాజీ కార్పొరేటర్ సన ఫక్రుద్దీన్, నాయకులు తిప్పారపు శ్రీనివాస్, మొఖీన్, అక్రమ్ గఫూర్, అబిద్, తాజ్, యాకుబ్, ముస్తఫా, యాసిన్, గౌస్ పాషా, ముస్లిం మత పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు సేవలు చిరస్మరణీయం

- ప్రజా పోరాటాలలో నాగేశ్వరరావుది చురుకైన పాత్ర.
- వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 29 / అక్షరం న్యూస్ -: : సిపిఐ, ఎఐటియుసి సీనియర్ నాయకులు చప్పిడి నాగేశ్వరరావు (51) కార్మిక వర్గానికి, ప్రజా ఉద్యమాలకు చేసిన సేవలు ఎనలేనివని, ఆయన లేని లోటు తీర్చలేనిదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రామవరం పంజాబ్ గడ్డకు చెందిన నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందగా, గురువారం ఆయన నివాసానికి సాబీర్ పాషా చేరుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగేశ్వరరావు జీవితాంతం ఎర్రజెండా సిద్ధాంతాలకు కట్టుబడి కార్మికుల సంక్షేమం, హక్కుల రక్షణ కోసం నిస్వార్థంగా పోరాడారని గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యలపై ఆయన ప్రదర్శించిన పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా వెన్నంటే ఉండి అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో కంచర్ల జమలయ్య, రజని, దేవదాస్, రాజబాబు, పండు, సత్తి తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేష్ కుమార్ రాజీనామాకై రాజీలేని పోరాటం

- ప్రజాస్వామ్య విలువలను కాలరాసే హక్కు ఎవ్వరికీ లేదు
- ఓటు చోరీ క్షమించరాని నేరం
- నవంబర్ 1న ఛలో ఢిల్లీ
- జిల్లా నుండి 120 మంది
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 29 / అక్షరం న్యూస్ –: ఓటు చోరీ క్షమించరాని నేరమని, ప్రజాస్వామ్య విలువలను కాలరాసే హక్కుఎవ్వరికీ లేదని, ఎన్నికల వ్యవస్థను బ్రష్టు పట్టించిన ఇసి జ్ఞానేష్ కుమార్ రాజీనామాకై రాజీలేని పోరాటం సాగిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాష స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైధానంలో నిర్వహించే ర్యాలీ నిరసన కార్యక్రమానికి జిల్లా నుండి 120 మందితో కూడిన సిపిఐ ప్రతినిధి బృందం తరలుతుందని చెప్పారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, ఓటు హక్కు పరిరక్షణ కోసం రాజీలేని పోరాటాలు సాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అత్యంత కీలకమని, ప్రజా తీర్పును గౌరవించడం ప్రతీ వ్యవస్థ బాధ్యతన్నారు. ఓటు చోరీకి సంబంధించి విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలన్నారు. ఎన్నికల సంఘం పనితీరుపై సుప్రీం కోర్టు ఇప్పటికే మొట్టికాయ మొట్టిందని, న్యాయస్థానాల సూచనలను పరిగణలోనికి తీసుకుని ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచాలన్నారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం వామపక్ష శ్రేణులు ప్రజాసంఘాలు ఐ క్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు రక్షణ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ ఎన్నికల వ్యవస్థలో జవాబుదారీతనం కోసం తమ పోరాటం కొనసాగిస్తామని పాపా పేర్కొన్నారు.

## గోదావరిఖనిలో మేడిగడ్డ సైకిల్ యాత్ర బృందానికి ఘన స్వాగతం

- బొడ్డు రవీందర్ బృందాన్ని ఆప్యాయంగా పలకరించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : మేడిగడ్డ సైకిల్ యాత్రలో భాగంగా గోదావరిఖనికి చేరుకున్న బొడ్డు రవీందర్ బృందానికి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఘన స్వాగతం పలికారు. యాత్ర బృందం గోదావరిఖనికి చేరుకున్న విషయం తెలుసుకున్న ఆయన స్వయంగా అక్కడికి వెళ్లి యాత్రలో పాల్గొన్న వారిని ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా సైకిల్ యాత్రలో పాల్గొంటున్న వారి ఉత్సాహాన్ని, పట్టుదలను కోరుకంటి చందర్ అభినందించారు. యాత్ర బృందానికి సాదర స్వాగతం పలికి తన అభిమానాన్ని చాటుకున్నారు.

## వెలుగుమట్ల కాలనీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నవంబర్ నెలాఖరు లోగా పూర్తి చేయాలి...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వెలుగుమట్ల కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 29 (అక్షరం న్యూస్) వెలుగుమట్ల కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు కాలనీలో చేపడుతున్న అన్ని మౌళిక వసతుల పనులను నవంబర్ నెలాఖరు లోగా యుద్ధప్రతిపాదన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం వెలుగుమట్ల కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి మంత్రి ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వెలుగుమట్ల కాలనీలో నిర్మాణాలు మౌళిక వసతులతో సహా పూర్తి కావాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణ స్థితిగతులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, పూర్తికావాల్సిన పనులు, పనుల పురోగతి వివరాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అధికారులు ప్రతి రోజూ పనులను, ఇళ్ల నిర్మాణాల పురోగతిని పర్యవేక్షించాలన్నారు. నిర్మాణాల్లో ఎటువంటి సమస్య వచ్చిన అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. ఇళ్ల నిర్మాణంతోపాటు బస్తీ దవాఖానా, పాఠశాలల నిర్మాణాలు, రహదారులు, డ్రైనేజీలు తదితర మౌళిక వసతుల పనులను పూర్తి చేయాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.. అభివృద్ధి పనుల పరిశీలన

- రామగుండం పట్టణంలో రూ.35 కోట్లతో రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ పనులు
- వెయ్యి కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం.. అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తెలిపారు. గురువారం పట్టణంలోని పలు డివిజన్లలో అధికారులతో కలిసి గడపగడపకు తిరుగుతూ అభివృద్ధి పనులను పరిశీలించారు. అయోధ్యనగర్ వెనుక ప్రాంతం నుంచి రామునిగుండాల వరకు ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను పరిశీలించి, అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రామగుండం పట్టణంలో సుమారు రూ.35 కోట్లతో రోడ్లు, భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, సెంట్రల్ లైటింగ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇంద్రనగర్, మహబూబ్ సుభాని నగర్, ఖాదర్ కాలనీ, హౌసింగ్ బోర్డుతో పాటు 25, 26, 27, 28, 29, 30వ డివిజన్లలో రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే చేపట్టి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

### పేదలకు ఇళ్ల స్థలాల పరిశీలన

ఇల్లు లేని పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. సుమారు వెయ్యి కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు కల్పించే లక్ష్యంతో స్థలాలను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.హౌసింగ్ బోర్డు ప్రాంతంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపరిచేందుకు రూ.2 కోట్లతో నిర్మిస్తున్న నీటి ట్యాంకు పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.




### వివిధ అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

రామగుండం పట్టణంలో మైనారిటీల కోసం 25 గుంటల స్థలంలో రూ.2 కోట్లతో మైనారిటీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. రూ.200 కోట్లతో సమీకృత పాఠశాల పనులు ప్రారంభమయ్యాయని, రూ.1.50 కోట్లతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రామగుండంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు కొత్తగా తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. త్వరలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటు పనులు కూడా ప్రారంభమవుతాయని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రామగుండం అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను అర్హులైన వారికి అందిస్తున్నామని పేర్కొన్నారు.రామగుండం అభివృద్ధిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు చేపడుతున్న పనులే సమాధానమని అన్నారు. ప్రజలు తమ ప్రాంతాల్లోని సమస్యలను ప్రశ్నిస్తూ, వాటి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, ఎమ్మెల్యే సోదరుడు అయోధ్య సింగ్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దీటి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ ముస్తఫా, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# లాస్య మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి!

- కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి: ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.
- మూడు గంటల పాటు మార్చురీ ఎదుట బాధిత కుటుంబంతో కలిసి ఆందోళన.. విచారణ జరిపించి న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ.





సిద్దిపేట జిల్లా / దుబ్బాక / అక్టోబర్ 29 / అక్షరం న్యూస్ –:

తొగుట మండలం గుడికందుల గ్రామానికి చెందిన దళిత విద్యార్థిని దావులగళ్ల లాస్య అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరిపి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థిని మృతికి గల కారణాలను నిష్పక్షపాతంగా వెలికితీసి, ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో లాస్య మృతదేహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, ఆమె తల్లిదండ్రులు యాదమ్మ, సంతోష్‌లను పరామర్శించి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. అనంతరం బాధిత కుటుంబంతో కలిసి సుమారు మూడు గంటల పాటు మార్చురీ ఎదుట ఆందోళనలో పాల్గొని, లాస్య మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాత్రి 10 గంటల వరకు బాగానే ఉన్న విద్యార్థిని తెల్లవారుజామున 5 గంటలకల్లా మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలను పూర్తిస్థాయిలో వెలుగులోకి తీసుకురావాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుకు సంక్షేమ గురుకులాలు ఎంతో కీలకమని, అలాంటి విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, కనీస వసతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ గురుకులాలు, హాస్టళ్లలో సమగ్ర తనిఖీలు నిర్వహించి, తాగునీరు, మరుగుదొడ్లు, లైటింగ్, ప్రహరీ గోడలు, నాణ్యమైన భోజనం వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

### కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం..

విద్యార్థిని లాస్య మృతిపై సమగ్ర విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్ హేమావతిని కలిసి వినతిపత్రం సమర్పించారు. బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక పరిహారం అందించడంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఘటనలో నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

దీనిపై కలెక్టర్ హేమావతి స్పందిస్తూ, ఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఇన్‌చార్జి మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. లాస్య మృతిపై సమగ్ర విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావుండకూడదని, లాస్య మృతి ఘటనపై వాస్తవాలు వెలుగులోకి వచ్చి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు...

# అశ్వారావుపేటలో విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయానికి సన్నాహాలు

- ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ
- సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డితో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 29 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపడుతున్నారు. నూతన మున్సిపాలిటీ పరిధిలో కార్యాలయ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, టీజీఎన్పీడీసీఎల్ వరంగల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఏర్పాటుకు సంబంధించిన పలు అంశాలపై దృష్టి సారించారు.

### డివిజన్ కార్యాలయ ఏర్పాటుకు స్థల పరిశీలన

అశ్వారావుపేటలో విద్యుత్ శాఖ పరిపాలనా కార్యకలాపాలకు అవసరమైన కార్యాలయ వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. కార్యాలయ నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా ఈ పర్యటన చేపట్టారు.

### విద్యుత్ శాఖ కార్యకలాపాలకు మెరుగైన వసతులు

నూతన డివిజన్ కార్యాలయం ఏర్పాటుకు సంబంధించిన అంశాలను పరిశీలించి, అవసరమైన కార్యాలయ వసతుల కల్పనపై అధికారులు దృష్టి సారించారు. కార్యాలయం ఏర్పాటుతో ప్రాంతంలో విద్యుత్ శాఖ పరిపాలనా వ్యవహారాలకు అవసరమైన వసతులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.



### పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ మహేందర్, జూపల్లి ప్రమోద్, మిండా హరి, వేల్పుల సత్యనారాయణ, దండాబత్తుల నరేష్ , ఆకుల శ్రీను తదితర విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## ఆటపాటలతో చిన్నారులకు ఆహ్లాదకర విద్యాబోధన!

**•కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అనంతారం అంగన్‌వాడీ కేంద్రాలు**

**• చిన్నారుల వికాసానికి టీచర్ల ప్రత్యేక శ్రద్ధ.. సేవలకు గ్రామస్తుల ప్రశంసలు**




భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట /అక్టోబర్ 29 / అక్షరం న్యూస్ :చిన్నారుల భవిష్యత్తుకు తొలి పునాది వేసే అంగన్‌వాడీ కేంద్రాలు నేడు సరికొత్త బోధనా పద్ధతులతో ఆకట్టుకుంటున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అనంతారం గ్రామంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి వేదికలుగా నిలుస్తున్నాయి. ఆటపాటలు, రంగురంగుల బొమ్మలతో పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచుతూ, పౌష్టికాహారంతో పాటు ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.

### బొమ్మలు, ఆటపాటలతో బోధన.. టీచర్ పోచమ్మ ప్రత్యేకత

అనంతారం మొదటి అంగన్‌వాడీ కేంద్రంలో 25 మంది చిన్నారులు ముందస్తు ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్నారు. టీచర్ ఆడిమేలా పోచమ్మ, ఆయా కుర్సం పాపమ్మ సమన్వయంతో కేంద్రాన్ని చక్కగా నిర్వహిస్తున్నారు. చిన్నారులకు సులభంగా అర్థమయ్యేలా రంగురంగుల బొమ్మలు, ఆట వస్తువులను ఉపయోగిస్తూ అక్షరాలు, అంకెలను ఆటపాటల ద్వారా బోధిస్తున్నారు. పిల్లల్లో నేర్చుకోవాలనే ఆసక్తిని పెంచుతూ కేంద్రాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో తీర్చిదిద్దుతున్నారు.

### ప్రభుత్వ అంగన్‌వాడీలపై పెరుగుతున్న నమ్మకం

రెండు కేంద్రాల్లోనూ టీచర్లు చూపిస్తున్న అంకితభావం, చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పట్ల అనంతారం గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఆటపాటలతో కూడిన బోధన అందిస్తూ పిల్లల అభివృద్ధికి కృషి చేస్తున్న పోచమ్మ, కల్పన సేవలను పలువురు అభినందిస్తున్నారు. ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇలాంటి వినూత్న బోధనా పద్ధతులు కొనసాగితే చిన్నారుల అభ్యసన సామర్థ్యం పెరగడంతో పాటు తల్లిదండ్రుల్లోనూ ప్రభుత్వ కేంద్రాలపై మరింత నమ్మకం ఏర్పడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## అర్హులకు సంక్షేమ ఫలాలు.. అశ్వారావుపేటలో రేషన్ కార్డుల పంపిణీ

**• మున్సిపాలిటీలో ఇప్పటివరకు 250 కార్డుల అందజేత**



మరో 17 మందికి కార్డులు పంపిణీ చేసిన వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 29/ అక్షరం న్యూస్ :అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా అశ్వారావుపేట మున్సిపాలిటీలో రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మరో 17 మంది లబ్ధిదారులకు మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు రేషన్ కార్డులను అందజేశారు.

### ఇప్పటివరకు 250 కార్డుల పంపిణీ

అశ్వారావుపేట మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు మొత్తం 250 రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా జూపల్లి రమేష్ బాబు పేర్కొన్నారు.

### అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాలతో లబ్ధి

రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతాయని, ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

### కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకుడు ప్రమోద్, అశ్వారావుపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నండ్రు రమేష్, 10వ వార్డు కౌన్సిలర్ మిండా హరిబాబు, దండాబత్తుల రమేష్, షేక్ సయ్యద్ బాజీ, నార్లపాటి రాంబాబు, ఆళ్ల సత్తిబాబు, అల్లిగూడెం సర్పంచ్ కుంజా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో కాంగ్రెస్ నూతన కార్యాలయం కోసం స్థల పరిశీలన..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం అక్టోబర్ 29 (అక్షరం న్యూస్)

కొత్తగూడెం: పట్టణంలోని రైటర్ బస్తీలో కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా కార్యాలయం నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్నతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అతి త్వరలో నిర్మాణ పనులు చేపడతామని, సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోపాలరావు, ఆళ్ల మురళి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుతో హిందుస్థాన్ యూనిలీవర్ ప్రతినిధుల సమావేశం

మద్దూర్ / అక్టోబర్ 29 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

జుక్కల్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రాధాన్యతనిస్తూ, రైతులకు ఈ పంటపై అవగాహన కల్పించి సాగు విస్తీర్ణాన్ని పెంచే దిశగా కీలక చర్చలు జరిగాయి. ఈ మేరకు హిందుస్థాన్ యూనిలీవర్ సంస్థ ఆయిల్ పామ్ హెడ్ శ్రీమతి విజయ రామస్వామి, కామారెడ్డి జనరల్ మేనేజర్ శ్రీ రవి జగదీష్ చంద్రబాబు జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి ఉన్న అవకాశాలు, రైతులకు అవగాహన కల్పించే విధానాలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

### ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి

వ్యవసాయ రంగంలో రైతులకు కొత్త అవకాశాలను పరిచయం చేయడంతో పాటు, ఆయిల్ పామ్ సాగుపై సరైన అవగాహన కల్పించడం ద్వారా నియోజకవర్గంలో ఈ పంట సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు ఉన్న అవకాశాలను ప్రతినిధులు ఎమ్మెల్యేకు వివరించారు. రైతులకు పంట సాగు విధానాలు, అందుబాటులో ఉన్న అవకాశాలు, సాగు విస్తరణకు అవసరమైన చర్యలపై సమాచారం అందించడం ద్వారా మరింత మంది రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించవచ్చని సమావేశంలో చర్చించారు.

### రైతులకు అవగాహనతో పాటు సమన్వయం అవసరం



జుక్కల్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగుకు ఉన్న అవకాశాలను గుర్తించి, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, సాగు విస్తీర్ణం పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి సంబంధిత సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.

### సాగు విస్తరణకు పూర్తి సహకారం: ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

జుక్కల్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు హామీ ఇచ్చారు. రైతులకు ప్రయోజనం చేకూరేలా ఆయిల్ పామ్ సాగుపై అవగాహన పెంపొందించేందుకు, సాగు విస్తీర్ణం పెంచేందుకు చేపట్టే కార్యక్రమాలకు సహకరిస్తానని తెలిపారు. రైతుల ఆదాయ అవకాశాలను మెరుగుపరిచే దిశగా వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాల్సిన అవసరం ఉందనే అంశానికి ఈ సమావేశం ప్రాధాన్యతనిచ్చింది.

జుక్కల్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ, రైతులకు అవగాహన కల్పించడం, సాగుకు అనుకూలమైన అవకాశాలను గుర్తించడం వంటి అంశాలపై జరిగిన ఈ సమావేశం వ్యవసాయ అభివృద్ధి దిశగా చర్చలకు వేదికగా నిలిచింది. రానున్న రోజుల్లో రైతులకు మరింత సమాచారం అందించి, ఆయిల్ పామ్ సాగు విస్తరణకు సమన్వయంతో ముందుకు సాగడంపై దృష్టి సారించనున్నారు.

### పలువురు ప్రముఖుల పాల్గొనడం

ఈ సమావేశంలో హిందుస్థాన్ యూనిలీవర్ సంస్థ సీనియర్ మేనేజర్ వనోజ్ రెడ్డి,సంపత్ కుమార్, ఏరియా మేనేజర్ జాదవ్ మోహన్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ రాజు దేశాయ్, మాజీ సర్పంచ్ రాములు సావ్కర్, మద్దూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏకరూప దుస్తులు పంపిణీ

**• యూనిఫాం ఒక సూచిక మాత్రమే.. చదువే ఎదుగుదలకు అసలైన ఇంధనం!**

మద్దూర్ / అక్టోబర్ 29 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్దూర్ మండల కేంద్రంలోని సేఠ్ రాం ప్రసాద్ ఇనాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల 296 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫాంలు) పంపిణీ చేసిన ఉదంతం కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగానో, ఒక వార్తాంశంగానో చూసి వదిలేయాల్సింది కాదు. దీని వెనుక సమాజానికి, ముఖ్యంగా విద్యార్థి లోకానికి కావలసిన ఒక బలమైన సందేశం దాగి ఉంది.ఏకరూప దుస్తులు అనేవి తరగతి గదిలో పేద, ధనిక, కుల, మత వ్యత్యాసాలను తుడిచిపెట్టి అందరినీ ఒక్కటిగా నిలబెట్టే ఒక అద్భుతమైన సంకేతం. బాహ్యంగా అందరూ సమానులే అనే భావన విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. అయితే, "దుస్తులు శరీరం యొక్క విలువను, రూపాన్ని పెంచితే.. చదువు మనిషి యొక్క జీవిత విలువను, విజ్ఞానాన్ని పెంచుతుంది." బాహ్య రూపానికి ఇచ్చే ప్రాధాన్యత కంటే లోపలి జ్ఞానానికి ఇచ్చే ప్రాధాన్యతే విద్యార్థి భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

### అవకాశాలను ఆసరాగా చేసుకొని ఉన్నత లక్ష్యాల వైపు:

ఇంటర్మీడియట్ విద్యా మండలి 'రైజింగ్ తెలంగాణ' కార్యక్రమంలో భాగంగా అందిస్తున్న ఈ ప్రోత్సాహకాలు విద్యార్థులకు బాధ్యతను గుర్తు చేయాలి. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సౌకర్యాలు, మౌలిక వసతులు విద్యార్థుల చదువుకు ఆటంకాలు లేకుండా చూడటానికే.



?క్రమశిక్షణ: ఏకరూప దుస్తులు ఎలాగైతే క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తాయో, అలాగే సమయపాలన, నిరంతర అధ్యయనం విద్యార్థికి క్రమశిక్షణను అలవాటు చేస్తాయి.జ్ఞాన సాధన: కేవలం దుస్తులు ధరించడంతో పని పూర్తికాదు; ఆ దుస్తుల వెనుక ఉన్న విద్యార్థి మేధస్సును, ఆలోచనా సరళిని పదను పెట్టడమే అసలైన విద్యా లక్ష్యం.

### ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధుల పాత్ర:

సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రీ, ఉప సర్పంచ్ వట్నాల్ రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దరాస్ సాయిలు మరియు కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ్ గార్లు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం. ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు కేవలం దుస్తులు పంపిణీ చేయడంతో సరిపెట్టకుండా, ఆ విద్యార్థులు పోటీ పరీక్షల్లో, ఉన్నత చదువుల్లో రాణించేలా నిరంతరం మార్గదర్శనం చేయాల్సిన గురుతర బాధ్యత ఉంది.యూనిఫాం విద్యార్థులకు ఒక గు గుర్తింపును ఇస్తుంది, కానీ ఆ విద్యార్థి సాధించే విద్య మాత్రమే సమాజంలో ఒక గొప్ప గుర్తింపును, ఉన్నత స్థానాన్ని తెచ్చిపెడుతుంది. మద్దూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని పునాదిగా మలచుకొని, చదువునే ఆయుధంగా చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పాండురంగ్, లెక్చరర్లు గంగాధర్, సంపత్, ఖయ్యుమ్, విశ్వజిత్, మల్లేశం, బాడీ శ్రీను, ధనంజయ్,సంజయ్, రాజ్ కుమార్, నిఖిత, కళశాల బృందం సభ్యులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలకు ముందే..

## భద్రాద్రి దేవస్థాన అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం..

**• ప్రతివారం అధికారుల సమీక్షతో.. వేగవంతమైన మార్పు ..**

**• ప్రస్తుతం స్లాబ్ నిర్మాణాలు పూర్తి.. నవంబర్ లో రాతి నిర్మాణాలకు శ్రీకారం ..**

**• రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**• భద్రాచల దేవస్థానంలో ప్రత్యేక పూజలు,**

**• అభివృద్ధి పనుల పరిశీలన ..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /భద్రాచలం అక్టోబర్ 29 (అక్షరం న్యూస్)

భద్రాచలం:ప్రస్తుతం భద్రాచల దేవస్థాన అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఇదే స్పీడుతో ముందుకెళితే గోదావరి పుష్కరాలకు పది రోజుల ముందే భద్రాద్రి దేవస్థానం సిద్ధమవుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట్ లతో కలిసి దమ్మక్క అన్నదాన సత్రం నుంచి మెట్ల దారి వరకు.. దేవస్థానం చుట్టూ కలియతిరిగి నేరుగా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా.. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బాసర నుంచి భద్రాద్రి వరకు టెంపుల్ రూట్ కావాలనే లక్ష్యంతో.. భద్రాచల దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో గత శ్రీరామ నవమి రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఇప్పటికే తాను మూడుసార్లు ఆలయాన్ని సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించానని, ప్రస్తుతం వేగంగా కొనసాగుతూ స్లాబులు పూర్తయ్యాయని, నవంబర్ మొదటివారం తర్వాత రాతి నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. భద్రాచలం పట్టణంలో వరద ముప్పు లేకుండా చూస్తాం..ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతివారం జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, ఆర్ అండ్ బి, దేవాదాయ శాఖ అధికారులు సమీక్ష నిర్వహిస్తూ మంచి పురోగతి సాధిస్తున్నారని అధికారులను మంత్రి అభినందించారు. వర్షాకాలంలో.. గోదావరి ఉధృతి సమయంలో భద్రాచలం పట్టణంలోని




లోతట్టు ప్రాంతాల్లో వరద ముంపు లేకుండా చూడాలని భద్రాచలం ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారని.. దీంతో యుద్ధప్రాతిపదికన ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అలాగే.. ఈసారి గోదావరి పుష్కరాలకు లక్షల్లో భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఇందుకు తగ్గట్టుగా ఘాట్లను సిద్ధం చేస్తామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చర్యలు చేపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో..: డిసిసి అధ్యక్షురాలు దేవీ ప్రసన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాలరావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# సామినేని హత్య కేసులో నలుగురు అరెస్ట్ ..

● కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 29, (అక్షరం న్యూస్)

పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్ట –అనుభవజ్ఞులైన పోలిస్ అధికారుల పర్యవేక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పోరెన్సిక్ ఆధారాలతోదర్యాప్తు.ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావు. వయస్సు 72 సంవత్సరాలు, 31.10.2025 తేదీన తెల్లవారుజామున తన ఇంటి పక్కన ఉన్న కొట్టంలో హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై చింతకాని పోలీస్ స్టేషన్లో జతీ. చీశీ. 324/2025, భారతీయ న్యాయ సంహిత (దీచీూ) సెక్షన్ 103(1) మరియు సెక్షన్ 190 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీమ్ మరియు ఫోరెన్సిక్ సైన్స బృందం సహాయంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిందితులకు సంబంధించినవిగా అనుమానిస్తున్న చెప్పులు మరియు కాలి ముద్రలు, ఎరుపు రంగు వస్త్రపు ముక్క, తెలుపు రంగుపై నల్లని గీతలు ఉన్న వస్త్రపు ముక్క, కత్తి కవర్లో పాటు ఇతర భౌతిక ఆధారాలను సేకరించారు. మృతుడి శరీరంపై ఉన్న గాయాలు, సంఘటనా స్థల పరిస్థితులు మరియు సాక్షుల వాంగ్మూలాలను కూడా పరిశీలించారు.

### సాంకేతిక ఆధారాల విశ్లేషణ..

నిందితులను గుర్తించేందుకు పోలీసులు

విస్తృత స్థాయిలో సాంకేతిక దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా, ఫిర్యాదులో పేర్కొన్న అనుమానితులు, సాక్షులు మరియు ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ఆధారంగా గుర్తించిన మొత్తం 24 మంది వ్యక్తులకు పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించేందుకు ఖమ్మంలోని గౌరవనీయ ××× అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును అనుమతి కోరారు, కోర్టు సమన్లు అందుకున్న వారిలో ఆరుగురు అనుమానితులు స్వచ్ఛందంగా పరీక్షలకు సమ్మతి తెలిపారు. తదనుగుణంగా, 2026 జనవరి నెలలో కర్ణాటక రాష్ట్రం, బెంగళూరులోని ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల నివేదికలను దర్యాప్తులో సేకరించిన ఇతర ఆధారాలతో కలిపి పరిశీలించగా, కొన్ని సంబంధిత ఆధారాలు లభించాయి. దర్యాప్తును మరింత బలోపేతం చేసేందుకు గుజరాత్ రాష్ట్రం, గాంధీనగర్ లోని నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (చీఖీూఖ) నిపుణుల సహాయం కోరారు. ఆరుగురు సభ్యులతో కూడిన నిపుణుల బృందం ఖమ్మంకు వచ్చి ఫోరెన్సిక్ విశ్లేషణ నిర్వహించింది. ఈ విశ్లేషణ ద్వారా లభించిన సమాచారాన్ని కేసులో అందుబాటులో ఉన్న ఇతర ఆధారాలతో కలిపి పరిశీలించారు.



### నలుగురు నిందితులు..

దర్యాప్తులో సేకరించిన భౌతిక మరియు సాంకేతిక ఆధారాలు, ఇతర సంబంధిత సమాచారాన్ని విశ్లేషించిన అనంతరం నలుగురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.

### అరెస్టయిన నిందితుల వివరాలు..

1) బోడపట్ల శ్రీనివాసరావు ఏ మెంటల్ శ్రీను, తండ్రి: పుల్లయ్య (లేట్), వయస్సు: 34 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: మేస్త్రీ పని, నివాసం: మాలముత్యాలమ్మ సెంటర్, తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం.

2) నూకల లింగయ్య, తండ్రి: సైదులు (లేట్), వయస్సు: 43 సంవత్సరాలు, కులం: యాదవ, వృత్తి: వ్యవసాయం, నివాసం: చావడి సెంటర్, తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం.

3) మల్లారపు లక్ష్మయ్య, తండ్రి: రామయ్య (లేట్), వయస్సు: 24 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: పెయింటర్ పని, నివాసం: తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం.

4) కార్లపూడి ఉదయ్ కుమార్ ఏ రుక్మాన్ కుమార్. తండ్రి ఆదినారాయణ, వయస్సు: 39 సంవత్సరాలు, కులం: మాల, వృత్తి: పెయింటింగ్ పని, నివాసం: తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం.

### నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు

1. నేరానికి ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న రెండు కత్తులు.

2. నిందితులు రెక్కీ నిర్వహించే సమయంలో ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న నాలుగు సెల్ ఫోన్లు.

### దర్యాప్తులో పాల్గొన్న అధికారులు

1. పర్యవేక్షణ మరియు దర్యాప్తు బృందం

ఎస్. సారంగపాణి, ఏసిపి , వైరా దర్యాప్తుపై సమగ్ర పర్యవేక్షణ అధికారి.

వై. వెంకట ప్రసాద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలిస్, వైరా దర్యాప్తు అధికారి.

వీరేందర్ మరియు జి. నరేష్. సబ్ ఇన్స్పెక్టర్లు ఆఫ్ పోలిస్ సహాయ దర్యాప్తు అధికారులు, దర్యాప్తులో విశేష ప్రతిభ కనబరిచిన వైరా ఏసిపి ఎస్. సారంగపాణి, వైరా సీఐ వై. వెంకట ప్రసాద్ మరియు బృందంలోని ఇతర అధికారులను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించి, వారికి రివార్డులు అందజేశారు.

## సమస్యల పరిష్కారం కోరుతూ ప్లకార్డులతో ఉపాధ్యాయుల నిరసన



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 29: స్టేట్ జాక్ ఆఫ్ తెలంగాణ మోడల్ స్కూల్స్ అసోసియేషన్ పిలుపు మేరకు మం డలంలోని వెల్ది మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయ లతో పాటు సిబ్బంది వేతనాలను 010 హెడ్ ద్వారా చెల్లించాలని, 317 జీవోను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉ పాధ్యాయుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించి, పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయులు కందగట్ల గణేష్, రుద్రమదేవి, గడ్డం జయశ్రీ, సౌజన్యప్రియ, కట్టా రాజు, తుమ్మ రవి. పార్వతి, మాలతి, శశికుమారి. లలిత,సురేఖ, వసంత మాధురి, రేణుక, వెనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు వెల్ది మోడల్ స్కూల్ విద్యార్థిని రితిక ఎంపిక



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 29: రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు మండలంలోని వెల్ది మోడల్ స్కూల్కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఎడ్ల రీతిక ఎంపికయిందని ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి 14 సంవత్సరాల లోపు బాల బాలికల ఫుట్ బాల్ క్రీడోత్సవాలలో రితిక అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయింది.ఈ నెల 30, 31 తేదీలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కండ్లకోయలోని సన్ ఫ్లవర్స్ వేదిక్ పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి 14 సంవత్సరాల లోపు బాల బాలికల ఫుట్ బాల్ క్రీడోత్సవాలలో రీతిక పాల్గొంటుంది. ఎడ్ల రితికను మోడల్ స్కూల్ ప్రిన్సి పాల్ పాలకుర్తి శ్రీధర్ తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు మారపాక రాజయ్య, బైరి వెనీల్ కుమార్, ఆంగ్ల ఉపాధ్యాయుడు కందగట్ల గణేష్ అభినందించారు.

## పలు కుటుంబాలకు నివాళులర్పించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 29 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం, నరసింహారావుపేట గ్రామాల్లో పలు కుటుంబాలను గురువారం తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కెవి) పరామర్శించారు. నరసింహారావు పేట గ్రామంలో సుంకర బిక్షమయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా అన్నారుగూడెం గ్రామంలో వట్టికొండ పున్నారావు దశదిన కర్మ, సూద సీతమ్మ దశదినకర్మలకు వారు హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళ లర్పించిన వారిలో నాయకులు దుగ్గిదేవర వెంకట లాల్, పులి వెంకట నరసయ్య, తాళ్ల అగస్టీన్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ పాషా ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 29 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం అన్నారు గూడెం గ్రామానికి చెందిన పులి వెంకటేశ్వర్లు కళావతి దంపతుల కుమారుడు నూతన వరుడు రవీంద్ర నూతన వధువు అంజిత వివాహం అన్నారుగూడెం మహాలక్ష్మి కళ్యాణ మండపంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, అన్నారుగూడెం మాజీ వి డి సి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి రమేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సత్యవతి, తల్లాడ మండలం బీసీ సెల్ ఉపాధ్యక్షులు తోట వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల రత్తయ్య, అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో పరిస్థితులపై రైతులకు అవగాహన సదస్సు..



ఖమ్మం/వైరా అక్టోబర్ 29 (అక్షరం న్యూస్)

వైరా మండలం పుణ్యపురం లో ఎల్ నినో పరిస్థితులను రైతులు ఎలా ఎదుర్కోవాలనే అంశంపై గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సు, గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యంగల మరియమ్మ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి యశ్వంత్ మాట్లాడుతూ... ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం, ఉష్ణోగ్రతల్లో మార్పులు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక వేసుకోవాలని సూచించారు. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు వేయాలని, నీటిని పొదుపుగా వాడాలని, బిందు సేద్యం, తుంపర్ల సేద్యం వంటి పద్ధతులను పాటించాలని కోరారు. అనంతరం గ్రామ కార్యదర్శి చింతల నాగేశ్వరరావు మాట్లాడుతూ..గ్రామస్తులకు ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ఉపాధి హామీ పనులు ఎలా పెట్టుకోవాలో గ్రామస్తులకు వివరించారు.

ఎల్ నినో ప్రభావంతో నీటి కొరత రాకుండా ఉండేందుకు ప్రతి ఇంటికి ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంకుడు గుంటల వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని, తాగునీటి సమస్య తీరుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంటలు తవ్వుకునేందుకు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ గుమస్తా మహేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ స్థాయి అధికారులు, రైతులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలుపాల్గొన్నారు.

## కంఠమేశ్వర స్వామి ఆలయ వద్ద ప్రత్యేక హోమాలు..

● పూజలు చేసిన సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, గౌడ సంఘం పెద్దలు

ఖమ్మం/తల్లాడ టౌన్ అక్టోబర్ 29( అక్షరం న్యూస్)



శ్రీ సూరమాంబదేవి సమేత కంఠమేశ్వర స్వామి వనం ఎల్లమ్మ, వనం మైసమ్మ దేవతల ప్రతిష్ట, కల్యాణ మహోత్సవం సందర్భంగా గురువారం తల్లాడ గౌడ సంఘం ఆధ్వర్యంలో హోమాలు నిర్వహించారు. ఉదయాన్నే మహిళలందరూ ఇంటి వద్ద జల బిందెలు తీసుకొనుట, గుడి వద్ద గణపతి హోమం, రుద్ర హోమం గణపతి పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు సుభద్ర దంపతులతోపాటు గౌడ సంఘం పెద్దలు ఈ హోమాల్లో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 30వ తేదీన దేవతల ప్రతిష్ట, కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు బొడ్డు రామ్ లక్ష్మణ్, బొడ్డు వెంకటేశ్వరావు, మొక్కా సత్యా నారాయణ, మొక్క సైదులు, గుండ్ల నాగయ్య, మొక్క కృష్ణార్జున్, మొక్కా బసవయ్య, రామకృష్ణ, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లంబడీల హక్కుల సాధనకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన...రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్



ఖమ్మం/వైరా టౌన్ అక్టోబర్ 29( అక్షరం న్యూస్)

సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్ నాయకత్వంలో గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన 'గిరిజన గళం – తండాలో నిద్ర' కార్యక్రమంలో భాగంగా, ఖమ్మం జిల్లా అధ్యక్షులు భుక్యా నరసింహ నాయక్ ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గంలో ప్రెస్ మీట్ (విలేకరుల సమావేశం) నిర్వహించారు. ?ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ, గిరిజన మరియు లంబడీల అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం ముందు పలు ముఖ్యమైన డిమాండ్లను ఉంచారు:

### ప్రధాన డిమాండ్లు:

చేవెళ్ల డిక్లరేషన్ అమలు: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల గిరిజన డిక్లరేషన్లోని అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలి.మంత్రివర్గంలో లంబాడీలకు చోటు: రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు తగిన ప్రాధాన్యత ఇస్తూ మంత్రి పదవి కేటాయించాలి.రిజర్వేషన్ల పరిరక్షణ: ఎస్టీ , ఎస్సీ , మరియు బీసీ వర్గాల రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేస్తూ, గిరిజన హక్కులను కాపాడాలి.కమ్యూనిటీ హాల్ నిర్మాణం: వైరాలో గిరిజనుల ఆరాధ్య దైవం సంత సేవాలాల్ మహారాజ్ పేరిట నూతనంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించి, నిధులు విడుదల చేయాలి.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు లకావత్ భాస్కర్ నాయక్, ఎస్పీ నాయక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి భుక్యా వినోద్ కుమార్ రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ దేవేందర్ నాయక్ తో పాటు పలువురు సేవాలాల్ సేన నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తోటి స్నేహితునికి ఆర్థికసాయం అందించిన పూర్వ విద్యార్థులు..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 29 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని నారాయణ పురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి విజయ్ తల్లి ఆగ్నేశమ్మ ఇటీవల మృతి చెందారు. గురువారం ఆమె దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు .ఈ సందర్భంగా తల్లాడ జిల్లా పరిషత్ హైస్కూల్లో 1985-86 సంవత్సరంలో 10వ తరగతి పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితుని తల్లి మరణించడంతో ఆర్థిక సాయంగా 35వేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ స్నేహితులు పాల్గొన్నారు.

# నాగబాబు చేతుల మీదుగా 'మైలురాయి' టైటిల్ లాంచ్..

**నిర్మాతగా శ్రీ హన్సిక!**

హన్సి ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం. 1గా శ్రీ హన్సిక పెద్దిరెడ్డి నిర్మిస్తున్న కొత్త చిత్రం 'మైలురాయి'. తవిటిరాజు తలచింతల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి టాలెంటెడ్ డైరెక్టర్ రఘువర్ధన్ కోట్ల దర్శకత్వం వహిస్తున్నారు. యువ నటీనటులు జగన్ యోగిరాజు, నవ్య చిట్యాల హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో సీనియర్ నటుడు దేవీ ప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరితో పాటు లక్ష్మణ్ మీసాల, పవన్ రమేష్, సునందిని, అంజు వాల్గుమన్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ లాంచ్ పోస్టర్‌ను ప్రముఖ నటుడు, నిర్మాత, ఏపీ శాసనమండలి సభ్యుడు, ఏపీ గ్రీన్ ఛైర్మన్ శ్రీ నాగబాబు ఘనంగా విడుదల చేశారు.




ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ.. 'మైలురాయి' సినిమా టైటిల్ చాలా ఆసక్తికరంగా ఉందని, నిర్మాత హన్సిక మంచి కథతో తన కెరీర్‌ను ప్రారంభించారని కొనియాడారు. ఔత్సాహిక దర్శకుడు, యువ హీరోతో ఈ చిత్రాన్ని రూపొందించడం అభినందనీయమని చెప్పారు. ఫిల్మ్ మేకింగ్‌లో మహిళలకు ఉండే బాధ్యత, క్రమశిక్షణ ఎంతో గొప్పవని, అశ్వనీదత్ కుమార్తెలు స్వప్న, ప్రియాంక, నిహారిక, సుప్రియల బాటలోనే హన్సిక కూడా పయనిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చిత్ర బృందానికి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నిర్మాత శ్రీ హన్సిక పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. హన్సి ప్రొడక్షన్స్ తొలి చిత్రంగా వస్తున్న 'మైలురాయి' టైటిల్ పోస్టర్‌ను నాగబాబు గారి చేతుల మీదుగా విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటోందని, త్వరలోనే టీజర్, పాటలను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. సహ నిర్మాత తవిటిరాజు తలచింతల మాట్లాడుతూ.. ఇదొక చక్కటి లవ్ అండ్ ఫ్యామిలీ డ్రామా చిత్రమని, టైటిల్ పోస్టర్ రిలీజ్ చేసిన నాగబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. హీరో జగన్ యోగిరాజు మాట్లాడుతూ.. ఈ సినిమాలో నటించడం ఎంతో ఆనందంగా ఉందని, పోస్టర్‌కు మంచి స్పందన వస్తోందని చెప్పారు. త్వరలోనే టీజర్, పాటలు, ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తామని, అందరూ ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు రఘువర్ధన్ కోట్ల మాట్లాడుతూ.. హన్సి ప్రొడక్షన్స్ ద్వారా దర్శకుడిగా పరిచయం కావడం సంతోషంగా ఉందని, 'మైలురాయి' భావోద్వేగాలతో కూడిన లవ్ స్టోరీ అని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ చిత్రం కచ్చితంగా అలరిస్తుందని తెలిపారు.

# మెగావర్స్'గా మెగాస్టార్ కొత్త ప్రయాణం..

**' అఫీషియల్ ప్రకటన చేసిన నెట్‌ఫ్లిక్స్**

మెగాస్టార్ చిరంజీవి మరో కొత్త ప్రయాణానికి సిద్ధమయ్యారు. దశాబ్దాలుగా వెండితెరపై తన నటన, డ్యాన్సులు, యాక్షన్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన ఇప్పుడు ఓటీటీ వేదికపై టాక్ షోతో సందడి చేయనున్నారు. చిరంజీవి ప్రధాన ఆకర్షణగా తెరకెక్కుతున్న ఈ కార్యక్రమానికి 'మెగావర్స్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఈ షోను అధికారికంగా ప్రకటిస్తూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. "మాస్‌కి గ్రామర్.. స్టైల్‌కి డెఫినిషన్.. మెగాస్టార్ ఈజ్ హియర్!" అంటూ నెట్‌ఫ్లిక్స్ ఇండియా సౌత్ తన సామాజిక మాధ్యమ ఖాతాలో ఈ కార్యక్రమాన్ని ప్రకటించింది. దీంతో చిరంజీవి అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. సినిమాలతో పాటు టాక్ షో ద్వారా ఆయన ప్రేక్షకులతో ఎలా ముచ్చటిస్తారోనని అభిమానులు ఎదురుచూస్తున్నారు.




చిరంజీవి గతంలో 'మీలో ఎవరు కోటీశ్వరుడు' కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. తనదైన మాటతీరు, ఆత్మీయమైన పలకరింపులతో బుల్లితెర ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి ప్రేక్షకులకు దగ్గరయ్యేందుకు ఓటీటీ వేదికను ఎంచుకున్నారు. 'మెగావర్స్' కార్యక్రమం షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలుస్తుంది. తొలి ఎపిసోడ్‌లో హాస్యనటుడు బ్రహ్మానందంతో పాటు సునీల్, సత్య పాల్గొన్నట్లు సమాచారం. చిరంజీవి, బ్రహ్మానందం కలిసి వెండితెరపై ఎన్నో సందర్భాల్లో ప్రేక్షకులను నవ్వించారు. ఇప్పుడు ఈ ఇద్దరూ టాక్ షో వేదికపై కలిస్తే ఎలాంటి సరదా సంభాషణలు సాగుతాయన్న ఆసక్తి నెలకొంది. బ్రహ్మానందంతో చిరంజీవికి ఉన్న అనుబంధం, వారిద్దరి మధ్య ఉండే హాస్యభరిత సంభాషణలు ఈ ఎపిసోడ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలవవచ్చని అభిమానులు భావిస్తున్నారు. సునీల్, సత్యల రాకతో వినోదం మరింత పెరిగే అవకాశం ఉంది. తెలుగు ఓటీటీ, బుల్లితెర రంగాల్లో ప్రముఖులు వ్యాఖ్యాతలుగా వ్యవహరించే కార్యక్రమాలకు మంచి ఆదరణ లభిస్తోంది. నందమూరి బాలకృష్ణ 'అన్‌స్టాపబుల్' కార్యక్రమంతో ప్రేక్షకులను అలరించగా, జగపతి బాబు కూడా ఓటీటీ వేదికపై కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో చిరంజీవి టాక్ షోపై కూడా అంచనాలు పెరిగాయి.'మెగావర్స్'లో రాబోయే ఎపిసోడ్‌లకు మరికొందరు సినీ ప్రముఖులు అతిథులుగా హాజరయ్యే అవకాశం ఉంది. అయితే వారి వివరాలు ఇంకా వెల్లడించలేదు. ప్రస్తుతం ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రకటన వెలువడగా, స్ట్రీమింగ్ తేదీ, ట్రైలర్ విడుదల వివరాలు ప్రకటించాల్సి ఉంది. నెట్‌ఫ్లిక్స్ నుంచి వచ్చే తదుపరి అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# బిగ్ బాస్ హౌస్‌లో ఇన్ని ఇబ్బందులా ..

**షో వెనుక అసలు విషయాలు బయటపెట్టిన దక్షి!**

బుల్లితెర ప్రేక్షకులను అలరిస్తున్న బిగ్ బాస్ తెలుగు సీజన్ 10లో రోజురోజుకూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కంటెస్టెంట్ల మధ్య గొడవలు, టాస్కులు, భావోద్వేగాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. అయితే తెరపై కనిపించే సందడి వెనుక కంటెస్టెంట్లు ఎదుర్కొనే ఇబ్బందులు మాత్రం చాలామందికి తెలియవు. తాజాగా షో నుంచి బయటకు వచ్చిన దక్షి గుత్తికొండ హౌస్‌లో తమకు ఎదురైన అనుభవాలను వెల్లడించారు. ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. బిగ్ బాస్ వీకెండ్ ఎపిసోడ్స్‌లో కంటెస్టెంట్లు అందంగా ముస్తాబై కనిపిస్తుంటారు. దీంతో వారికి మేకప్ చేసేందుకు ప్రత్యేక సిబ్బంది ఉంటారా? రెడీ అవ్వడానికి ఎలాంటి సదుపాయాలు కల్పిస్తారు? అనే ప్రశ్నలు ప్రేక్షకుల్లో తలెత్తుతుంటాయి.అయితే దక్షి చెప్పిన వివరాల ప్రకారం, హౌస్‌లో కంటెస్టెంట్లు తమ వ్యక్తిగత పనులను తామే చేసుకోవాలి. మేకప్ వేసుకోవడం, దుస్తులను శుభ్రం చేసుకోవడం వంటి పనులకు స్వయంగా సమయం కేటాయించాలి. కనుబొమ్మలను సరిచేసుకునేందుకు రేజర్లు, గోళ్లు కత్తిరించుకునేందుకు నెయిల్ కట్టర్లు వంటి అవసరమైన వస్తువులను పరిమితంగా అందిస్తారని ఆమె వివరించారు. మహిళా కంటెస్టెంట్లకు ఎదురయ్యే ఇబ్బందుల గురించి దక్షి చేసిన వ్యాఖ్యలు ప్రత్యేకంగా చర్చకు వచ్చాయి. రుతుస్రావం సమయంలో అవసరమైన శానిటరీ ప్యాడ్లను హౌస్‌కు అందిస్తారని, అదనంగా కావాల్సి వస్తే సిబ్బందిని అడిగి తెప్పించుకోవాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. నెలసరి కారణంగా శారీరక అసౌకర్యం ఎదురైనా టాస్కుల్లో పాల్గొనాల్సిన పరిస్థితులు ఉంటాయని, ఈ విషయంలో ప్రత్యేక మినహాయింపు ఉండదని ఆమె పేర్కొన్నారు.బిగ్ బాస్ హౌస్‌లో కంటెస్టెంట్లకు ఆటలు, వినోదం మాత్రమే కాకుండా నిద్ర, ఆహారం విషయంలోనూ కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయని దక్షి వెల్లడించారు. ముఖ్యంగా నాన్‌వెజ్ సరిపడా అందకపోవడం వంటి సమస్యలను ఆమె ప్రస్తావించారు. ఇక సమయాన్ని తెలుసుకోవడానికి గడియారం అందుబాటులో లేని పరిస్థితుల్లో, బయట నుంచి వినిపించే మెట్రో రైలు శబ్దాలను



ఆధారంగా చేసుకునేవారమని చెప్పారు. చివరి రైలు ఎప్పుడు వెళ్లిందనే దాన్ని బట్టి నిద్రపోయే సమయాన్ని అంచనా వేసుకునేవారమని వివరించారు.మొత్తంగా బిగ్ బాస్ హౌస్‌లో కెమెరాల ముందు కనిపించే సందడి వెనుక కంటెస్టెంట్లు ఎదుర్కొనే రోజువారీ సవాళ్లను దక్షి వ్యాఖ్యలు బయటపెట్టాయి. షోలో పాల్గొనడం అంటే కేవలం టాస్కులు ఆడటం మాత్రమే కాదని, వ్యక్తిగత అవసరాలను నిర్వహించుకోవడం నుంచి నిద్ర, ఆహారం వరకు ఎన్నో విషయాల్లో సర్దుకుపోవాల్సి ఉంటుందని ఆమె అనుభవాలు తెలియజేస్తున్నాయి.

## ఓటీటీలో అదరగొడుతున్న 'ప్రేమాయణం' వెబ్ సిరీస్.. ఆకట్టుకుంటున్న బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ!




ప్రేమ, భావోద్వేగాల అద్భుతమైన మేళవింపుతో తెరకెక్కిన 'ప్రేమాయణం' వెబ్ సిరీస్‌కు ప్రేక్షకులనుంచి విశేష స్పందన లభిస్తోంది. అక్టోబర్ 23 నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక యూట్యూబ్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ అందమైన ప్రేమకథ అన్ని వర్గాల ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ సిరీస్ మొదటి ఎపిసోడ్‌కు వస్తున్న ఆదరణ చూసి చిత్ర బృందం ఎంతో సంతోషం వ్యక్తం చేస్తోంది. ఇటీవల కాలంలో విడుదలైన అత్యుత్తమ షార్ట్ ఫిల్మ్స్/వెబ్ సిరీస్‌లలో ఒకటిగా 'ప్రేమాయణం' ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. సూర్య మురపాక అద్భుతమైన రచన మరియు దర్శకత్వంలో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. హర్షిణి పిక్చర్స్ బ్యానర్‌పై కె. హర్షిణి యాదవ్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించగా, హరి చక్కటి సంగీతం అందించారు. ఇందులో పవన్, నైనిక అనసూయ ప్రధాన పాత్రల్లో నటించగా.. శ్రీలత, హరీశ్, కె. సంతోష్ తయ్యప్ప, దేవిక తదితరులు సహాయక పాత్రల్లో మెప్పించారు. చక్కటి ప్రేమకథా నేపథ్యంతో సాగే ఈ సిరీస్‌లో నటీనటుల సహజమైన అభినయం, ఆకట్టుకునే కథనం, మనసును హత్తుకునే సంగీతం ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి. ముఖ్యంగా రొమాంటిక్ లవ్‌స్టోరీలను ఇష్టపడే యూత్‌కు ఈ సిరీస్ బాగా నచ్చుతోంది. యూట్యూబ్‌లో విడుదలైన మొదటి రోజు నుంచే 'ప్రేమాయణం'కు వస్తున్న ఆదరణ చిత్ర యూనిట్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. తమ చిన్న ప్రయత్నాన్ని ప్రేక్షకులు ఇంతగా ఆదరిస్తుండటం పట్ల దర్శకుడు సూర్య మురపాక, నిర్మాత కె. హర్షిణి యాదవ్‌తో పాటు నటీనటులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రేక్షకుల నుంచి లభిస్తున్న ఈ ప్రోత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని మంచి కథలను మీ ముందుకు తీసుకువస్తామని చిత్ర బృందం వెల్లడించింది. ఎమోషనల్ లవ్‌స్టోరీలను ఇష్టపడే వారు 'ప్రేమాయణం' వెబ్ సిరీస్ మొదటి ఎపిసోడ్‌ను యూట్యూబ్‌లో తప్పకుండా వీక్షించవచ్చు.

## పాకిస్తాన్‌లోనూ తగ్గేదేలే అంటున్న 'రామాయణ' క్రేజ్..

**కరాచీ వీడియో వైరల్!**




నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్-ఇండియా మైథలాజికల్ మూవీ 'రామాయణ' క్రేజ్ కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. సరిహద్దులు దాటి పాకిస్తాన్‌లోని కరాచీ నగరంలోనూ ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి, యశ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రంపై తమ అభిమానాన్ని చాటుకుంటూ పాకిస్తాన్‌లోని హిందూ కమ్యూనిటీ సభ్యులు కరాచీలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. పాకిస్తాన్‌లోని కరాచీ నగరంలో ఉన్న హిందూ కమ్యూనిటీ ప్రజలు ఒక్కచోట చేరి, చేతిలో 'రామాయణ' సినిమా పోస్టర్లు పట్టుకుని డప్పు చప్పుళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా "మేరే ఘర్ రామ్ ఆయే హై" అంటూ భక్తి పారవశ్యంతో భజనలు చేస్తూ వారు నృత్యాలు చేశారు. ఆ ప్రాంతం మొత్తం "జై శ్రీరామ్", "సియావర్ రామచంద్ర కీ జై" అనే నినాదాలతో మార్మోగింది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కరాచీలోని ఒక చారిత్రాత్మక శ్రీరామ మందిరానికి చేరుకున్న భక్తులు, ఆలయ ప్రాంగణంలో 'రామాయణ' సినిమా పోస్టర్‌ను ప్రతిష్టించి ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. ఈ చిత్రంలో శ్రీరాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్, సీతాదేవిగా నటిస్తున్న సాయి పల్లవిలపై తమకు ఉన్న ప్రత్యేక అభిమానాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ భారీ ప్రాజెక్ట్ ప్రపంచవ్యాప్తంగా అఖండ విజయం సాధించాలని, మన భారతీయ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడంతో పాటు 'ఆస్కార్' అవార్డును కూడా గెలుచుకోవాలని వారు హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. ఈ అద్భుత దృశ్య కావ్యమైన 'రామాయణ' చిత్రాన్ని తమ దేశంలోని థియేటర్లలో కూడా విడుదల చేయాలని మేకర్స్‌ను అక్కడి హిందూ సోదరులు కోరారు. అయితే, పాకిస్తాన్‌లో భారతీయ సినిమాల ప్రదర్శనపై కఠిన నిబంధనలు ఉన్నందున, అక్కడ ఈ సినిమా రిలీజ్ పై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# చైనాను చిత్తుచేసి..ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో భారత్ రెండో విజయం

జలంధర్: సొంతగడ్డపై ఆసియా చాంపియన్స్ హాకీ ట్రోఫీలో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్.. టోర్నీలో వరుసగా రెండో విజయాన్ని అందుకుంది. తొలి పోరులో బంగ్లాదేశ్‌పై ఏకపక్ష విజయం సాధించిన భారత్ గురువారం జరిగిన మ్యాచ్‌లో 5-2తో చైనాను చిత్తుచేసింది. నాలుగు క్వార్టర్స్‌లోనూ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన హర్మన్‌ప్రీత్ సింగ్ సేన.. ప్రత్యర్థికి కోలుకునే అవకాశమే ఇవ్వకుండా ఆడింది. భారత్ తరఫున సుఖ్‌జీత్ సింగ్ (12, 34 నిమిషాల్లో), హర్మన్‌ప్రీత్ సింగ్ (27, 31) చెరో రెండు గోల్స్ చేయగా జుగ్‌రాజ్ సింగ్ (47) ఒక గోల్ చేశాడు. చైనా నుంచి యాంగ్ పెంగ్ (25), చెన్ చొంగ్‌కాంగ్ (36) గోల్ కొట్టారు. తొలి క్వార్టర్‌లోనే చైనా డిఫెన్స్‌ను ఛేదిస్తూ అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో సుఖ్‌జీత్ గోల్స్ ఖాతా తెరిచాడు. రెండో క్వార్టర్‌లో పట్టుదలగా ఆడిన చైనా.. భార త రక్షణ శ్రేణిపై ఒత్తిడి పెంచుతూ 25వ నిమిషంలో గోల్‌కొట్టింది. అయితే నిమి షం వ్యవధిలోనే లభించిన పెనాల్టీ కార్నర్‌ను హర్మన్ గోల్‌గా మలిచి ఆధిక్యాన్ని 2-1కు పెంచాడు. అదే ఊపులో 3 నిమిషాల్లోనే ఆతిథ్య జట్టు రెండు గోల్స్ కొట్టిం ది. ఆ తర్వాత చైనా గోల్ చేసినా జుగరాజ్ చివరి క్వార్టర్‌లో చేసిన గోల్‌తో



చైనా కుదేలైంది. శుక్రవారం జరిగే తమ తర్వాతి మ్యాచ్‌లో జపాన్‌తో భారత్ ఆడనుంది.

## పంజాబ్- హైదరాబాద్ మ్యాచ్ డ్రా

హైదరాబాద్, రంజీ తాజా సీజన్‌లో హ్యాట్రిక్ కొట్టాలన్న హైదరాబాద్ జట్టుకు నిరాశే ఎదురైంది. సొంతగడ్డపై పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌ను ఆ జట్టు డ్రాతో ముగించింది. బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై పంజాబ్ బ్యాటర్లు తొలి ఇన్నింగ్స్ మాదిరిగానే చెలరేగి తమ జట్టును మెరుగైన స్థితిలో నిలిపారు.ఓవర్‌నైట్ స్కోరు 57/0తో గురువారం క్రీజులోకి వచ్చిన పంజాబ్.. మాచ్ చివరి రోజు 240/6 వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది.ప్రభ్‌సిమ్రన్ సింగ్ (68), కెప్టెన్ ఉదయ్ సహరన్ (55 నాటౌట్), విహాన్ మల్హోత్ర (53) అర్ధశతకాలతో రాణించారు. హైదరాబాద్ బౌలర్లలో రక్షణ రెడ్డి (2/16), తనయ్ త్యాగరాజన్ (2/51) తలా రెండు వికెట్లు పడగొట్టారు. మ్యాచ్ డ్రా అవగా తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో పంజాబ్ మూడు పాయింట్లు అందుకోగా.. హైదరాబాద్‌కు ఒకే పాయింట్ దక్కింది. అయినా పాయింట్ల పట్టికలో ఎలైట్ గ్రూప్-బీలో హైదరాబాద్ 14 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నది.



## భారత్‌కు అడ్డుందా.. నేడు న్యూజిలాండ్‌తో నాలుగో టీ20

**మధ్యాహ్నం 12.30 నుంచి సోనీస్పోర్ట్స్‌లో**

ఆక్లాండ్ (న్యూజిలాండ్) : వరల్డ్ నంబర్ వన్ బ్యాటర్ అభిషేక్ వర్మ, బీహార్ బుడ్డోడు వైభవ్ సూర్యవంశీ వీరబాదుడుతో వెల్లింగ్టన్ మైదానంలో 199 పరుగుల భారీ లక్ష్యాన్ని 13.2 ఓవర్లలోనే ఊదేసి సంచలనం సృష్టించిన టీమిండియా.. న్యూజిలాండ్ గడ్డపై మరో పరుగుల సునామీకి సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఇప్పటికే 3-0తో సొంతం చేసుకున్న భారత్ వైట్ వాష్ పై కన్నేసింది. శుక్రవారం ఈడెన్ పార్క్ స్టేడియంలో జరిగే నాలుగో టీ20లోనూ న్యూజిలాండ్‌ను చిత్తుచేయాలనే లక్ష్యంతో ఉంది.

ఆక్లాండ్ మైదానం చిన్న బాండరీలకు పేరుగాంచింది. ముఖ్యంగా స్ట్రెయిట్ బౌండరీ చాలా తక్కువ దూరం ఉంటుంది. దాంతో వెల్లింగ్టన్‌లో 35 బంతుల్లోనే విధ్వంసకర శతకంతో చెలరేగిన అభిషేక్, సూర్యవంశీ దూకుడును అడ్డుకోవడం కివీస్ బౌలర్లకు పెద్ద సవాలుగా మారనుంది. రికార్డు స్థాయిలో దాదాపు 40 వేల మంది ప్రేక్షకులతో కిక్కిరిసిపోనున్న మైదానం భారత బ్యాట్ వీరుల మెరుపులతో మరోసారి పరుగుల వరదతో తడిసిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.



**బెంచ్‌కు పరీక్ష**

ఓపెనర్లు అభి, సూర్య ఫామ్‌లో ఉండటం.. మిడిలార్డర్‌లో తిలక్, నితీశ్ రెడ్డి, నమన్ ధీర్ దంచికొడుతుండటంతో ఈ పోరులోనూ భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. అయితే, కెప్టెన్ అయ్యర్ టచ్‌లోకి రావాల్సిన అవసరం ఉంది. బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సత్తా చాటుతుండగా.. వెటరన్ పేసర్ భువనేశ్వర్ మూడు మ్యాచ్‌ల్లో ఒకే వికెట్ తీసి నిరాశపరిచాడు. జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో అయినా భువీ తన మునుపటి స్వింగ్ చూపెట్టాల్సిందే. ఇక, సిరీస్ ఇప్పటికే చిక్కడంతో రాబోయే వన్డే, టెస్టు సిరీస్‌లను దృష్టిలో ఉంచుకుని కీలక ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చే యోచనలో భారత యాజమాన్యం ఉంది. ఈ సిరీస్‌లో ఇప్పటిదాకా ఆడని స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తికి ఈ మ్యాచ్‌లో అవకాశం లభించవచ్చు. ఆల్ రౌండర్ నితీశ్ రెడ్డికి విశ్రాంతినిచ్చి శివం దూబే, లేదా మయాంక్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకునే చాన్సుంది.

**బ్లాక్‌క్యాప్స్‌కు గాయాల బెడద**

మరోవైపు ఆతిథ్య న్యూజిలాండ్ జట్టు వరుస ఓటములతో పాటు గాయాల సమస్యలతో డీలా పడింది. ఇప్పటికే మ్యాట్ హెన్రీ, జాక్ ఫౌల్క్స్ దూరం కాగా, ప్రధాన పేసర్ లోకీ ఫెర్గూసన్ కూడా గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. అతని స్థానంలో మ్యాట్ ఫిషర్ జట్టులోకి వచ్చాడు. బ్లెయిర్ టిక్నర్ కూడా తుది జట్టులోకి రావొచ్చు. డారిల్ మిచెల్, ఫిన్ అలెన్, లోకల్ ప్లేయర్ బెవాన్ జాకబ్స్ మినహా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో భారత్‌ను నిలువరించే శక్తి కివీస్ లోపించినట్లు కనిపిస్తోంది.

## పెళ్లి వేడుకలో పాత మిత్రుల కలయిక..

- మంత్రి పొంగులేటికి మధురానుభూతి..
- మూడు దశాబ్దాల తర్వాత...ఆత్మీయ భేటీ
- కళాశాల నాటి స్నేహితులతో ఆనందంగా ముచ్చటించిన మంత్రి పొంగులేటి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం అక్టోబర్ 29 (అక్షరం న్యూస్)

కొత్తగూడెం: కాలం మారినా.. బాధ్యతలు పెరిగినా.. పదవుల్లో ఉన్నత స్థాయికి చేరినా.. కళాశాల నాటి స్నేహబంధం మాత్రం చెక్కుచెదరలేదు. దశాబ్దాల తర్వాత ఒకే చోట కలుసుకున్న పాత మిత్రులు ఆత్మీయ పలకరింపులు, మధుర జ్ఞాపకాలతో ఆనందంగా గడిపారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన కళాశాల నాటి స్నేహితులతో కలుసుకున్న సందర్భం గురువారం కొత్తగూడెంలో ఆసక్తికరంగా నిలిచింది.కొత్తగూడెం బూడిదగడ్డ ప్రాంతానికి చెందిన న్యాయవాది, తన మిత్రుడు జంగాల పద్మనాభరావు కుమార్తె వివాహం గురువారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగింది. ఈ వేడుకకు మంత్రి పొంగులేటి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అయితే.. ఈ వివాహ వేడుక ఆయనకు మరో మధురానుభూతిని మిగిల్చింది. 1987లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు సీఆర్ రెడ్డి లా కళాశాలలో తనతో కలిసి న్యాయవిద్య అభ్యసించిన మిత్రులు పదిమందికిపైగా అదే వేడుకకు హాజరయ్యారు.హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, హుజూర్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వెంకట్ గుప్తా, రవీందర్‌రెడ్డి, కరుణాకర్, రాజారెడ్డి, సునీల్, గోపాలకృష్ణ తదితర మిత్రులతో మంత్రి ఆత్మీయంగా గడిపారు. వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం కొద్దిసేపు కూర్చొని కళాశాల రోజుల నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పటి అనుభవాలను నెమరువేసుకుంటూ ఒకరినొకరు పలకరించుకోవడంతో అక్కడ సందడి నెలకొంది.

**సంతోషం వ్యక్తం చేసిన మిత్రులు..**

తమతో కలిసి చదువుకున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర మంత్రిగా ఎదగడం ఆనందంగా ఉందని మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు. అప్పట్లో ఆయన తమతో కలిసి కొంతకాలం న్యాయవిద్య అభ్యసించారని.. గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత కొన్ని శుభకార్యాల్లో కొందరం కలుసుకున్నప్పటికీ.. ఇలా మిత్రులంతా ఒకచోట చేరడం ప్రత్యేక అనుభూతినిచ్చిందని పేర్కొన్నారు. ఏళ్లు గడిచినా స్నేహంలోని ఆత్మీయత ఏమాత్రం తగ్గలేదని ఈ కలయిక మరోసారి చాటిచెప్పింది.



## ఢిల్లీ 262/6.. విమెన్స్ డొమెస్టిక్ టీ20ల్లో అత్యధిక స్కోరుతో రికార్డు



పుణె : మహిళల దేశవాళీ టీ20 మ్యాచుల్లో ఢిల్లీ జట్టు చరిత్ర సృష్టించింది. సీనియర్ విమెన్స్ టీ20 ట్రోఫీ సందర్భంగా హైదరా బాద్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 20 ఓవర్లకు 262/6 పరుగుల రికార్డు స్కోరు సాధించింది. డొమెస్టిక్ టీ20 క్రికెట్ మ్యాచుల్లో ఇదే హయ్యస్ట్ స్కోరు కావడం గమనార్హం. గతంలో గోవా.. అరుణాచల్‌ప్రదేశ్‌పై 257/2 స్కోరు చేయడమే ఇప్పటిదాకా అత్యుత్తమం. కాగా హైదరాబాద్‌తో మ్యాచ్‌లో ఢిల్లీ ఓపెనర్ తనీషా సింగ్ (47 బంతుల్లో 25 ఫోర్లు, 1 సిక్స్‌తో 119) రికార్డు శతకంతో చెలరేగిన వేళ ఆ జట్టు భారీ స్కోరు చేసింది. 38 బంతుల్లోనే ఆమె సెంచరీ పూర్తైంది. ఛేదనలో హైదరాబాద్ నిర్ణీత ఓవర్లలో 154/8కే పరిమితమై 108 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

## అనిరుధ్ -- కావ్య మారన్ రిసెప్షన్..

**ప్రధాని, సీఎం విజయ్ సహా ప్రముఖులకు ఆహ్వానం!**



ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ మరియు సన్‌రైజర్స్ హైదరాబాద్ సహ-యజమాని కావ్య మారన్ వివాహం గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. నవంబర్‌లో జరగనున్న వీరి వివాహానికి సంబంధించిన రిసెప్షన్ ఆహ్వాన పత్రిక ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. చెన్నై వేదికగా నవంబర్ 21న అత్యంత వైభవంగా జరగనున్న ఈ రిసెప్షన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మరియు ప్రముఖ రాజకీయ, సినీ ప్రముఖులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఇప్పటికే మారన్ దంపతులు ప్రధాని నరేంద్ర మోదీని కలిసి రిసెప్షన్‌కు ఆహ్వానించగా, ఈ భేటీలో అనిరుధ్ తల్లిదండ్రులు రవి రాఘవేంద్ర, లక్ష్మి రవిచందర్ కూడా పాల్గొన్నారు. అలాగే తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కర్ణాటక డిప్యూటీ సీఎం డి.కె. శివకుమార్ తదితరులకు ఈ ఆహ్వానాలు అందాయి. ఈ వేడుకకు రాజకీయ ప్రముఖులతో పాటు సినీ పరిశ్రమ నుంచి కూడా భారీగా అతిథులు హాజరుకానున్నారు. అనిరుధ్ పిన్ని, బాబాయ్ అయిన సూపర్ స్టార్ రజనీకాంత్‌తో పాటు, మ్యూజిక్ మేస్ట్రో ఏఆర్ రెహమాన్, నటుడు శివకార్తికేయన్, అజిత్ కుమార్, దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ మరియు టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ తదితరులు ఈ గెస్ట్ లిస్టులో ఉన్నట్లు సమాచారం.ఇక వీరి వివాహం విషయానికి వస్తే, నవంబర్ 10 మరియు 11 తేదీల్లో గ్రీస్ దేశంలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో అత్యంత నిరాడంబరంగా జరగనుందని తెలుస్తోంది. వివాహం విదేశాల్లో ముగిసిన తర్వాత, నవంబర్ 21న చెన్నైలో జరగనున్న గ్రాండ్ రిసెప్షన్‌కు అన్ని రంగాల దిగ్గజాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించనున్నారు.

## మలింగ, పరాస్‌కు ముంబై టాటా



ముంబై : ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటిగా ఉన్నా గత మూడు సీజన్లుగా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాబట్టలేకపోతున్న ముంబై ఇండియన్స్‌లో కోచింగ్ సిబ్బంది ప్రక్షాళన కొనసాగుతోంది. ఇప్పటికే చీఫ్ కోచ్ జయవర్దనేను తొలగించి కీరన్ పొలార్డ్‌కు ఆ బాధ్యతలు అప్పగించిన ముంబై..తాజాగా బౌలింగ్ కోచ్‌లు లసిత్ మలింగ, పరాస్ మంబ్రేతో పాటు ఫీల్డింగ్ కోచ్ కార్ల్ హంప్రిస్సన్‌కూ టాటా చెప్పింది. హంప్రిస్సన్ స్థానంలో టి. దిలీప్‌ను ఫీల్డింగ్ కోచ్‌గా నియమించను న్నట్టు సమాచారం. కొత్త బౌలింగ్ కోచ్‌లపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609